# వస్త్ర నగరి.. ఉపాధి గని


టెక్స్‌టైల్ పార్కులో రూ.178 కోట్లతో నిర్మిస్తున్న 220/132/11 కేవీ సబ్‌స్టేషన్

- మాట నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్
- 2014 ఎన్నికల ప్రచారంలో మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు హామీ
- అధికారంలోకి రాగానే హామీ అమలు
- రూ.1,150 కోట్ల అంచనా వ్యయంతో పార్కు నిర్మాణం
- 1.50 లక్షల మందికి ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- ఇప్పటికే రూ.3,100 కోట్లతో పలు కంపెనీల యూనిట్ల నిర్మాణం
- ప్రత్యక్షంగా 23 వేల మందికి... పరోక్షంగా మరో 23 వేల మందికి ఉపాధి

వరంగల్, నవంబర్ 8(నమస్తేతెలంగాణ) : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మాట తప్పరు మడమ తిప్పరు. ఉద్యమనేతగా ఆయన ప్రజలకు చెప్పినవెన్నో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కార్యరూపం దాల్చాయి. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రజలు ఎదుర్కొన్న సమస్యలెన్నో ఒక్కొక్కటిగా పారిపోయాయి. ముఖ్యమంత్రిగా కేసీఆర్ రాష్ట్రాన్ని ప్రగతి దిశగా పరుగెత్తించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల మాదిరిగా ముందుకు నడిపారు. తెలంగాణను దేశానికి దిక్సూచిగా తీర్చిదిద్దారు. సాగు, తాగునీటి గోస తీరింది. ప్రాజెక్టుల నిర్మాణంతో వేసవిలోనూ చెరువులు నీటితో నిండి మత్తడి దుంకుతున్నాయి. గతంలో నీరు లేక పడావు పడ్డ భూములన్నీ ఇప్పుడు పచ్చని పంటలతో కళకళలాడుతున్నాయి. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీటి సరఫరా జరుగుతోంది. కరెంటు కష్టాలకూ తెరపడింది. 2014లో శాసనసభ ఎన్నికల సమయంలో ఆయన తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. ప్రచార సభల్లో పాల్గొన్న కేసీఆర్ ఇక్కడ దేశంలోనే అతి పెద్ద మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు కోసం ప్రజలకు హామీ ఇచ్చారు. గతంలో వేలాదిమందికి ఉపాధి ఇచ్చిన వరంగల్‌లోని ఆజంజాహీ మిల్లు సమైక్య పాలకుల విధానాలతో మూతపడిందని, ప్రత్యామ్నాయంగా మెగా టెక్స్‌టైల్ పార్కును నెలకొల్పి వరంగల్‌కు పూర్వవైభవం తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచి సర్కారు కొలువుదీరగానే సీఎం కేసీఆర్ టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు అనువైన ప్రదేశం కోసం పలు ప్రతిపాదనలను పరిశీలించారు. చివరకు వరంగల్ జిల్లా గీసుగొండ, సంగెం మండలాల్లోని శాయంపేట, చింతలపల్లి గ్రామాల వద్ద పార్కును స్థాపించే ప్రతిపాదనకు ఆమోదముద్ర వేశారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1,150.47 కోట్లు. 1.50 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడం ఈ పార్కు లక్ష్యం. ప్రభుత్వం టీఎస్ఐఐసీ ద్వారా 1,357 ఎకరాల భూములను సేకరించింది. 2017 అక్టోబర్ 22న సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. దీనికి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుగా నామకరణం చేశారు. అప్పటినుంచి ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద వస్త్రనగరిగా ఈ టెక్స్‌టైల్ పార్కును తీర్చిదిద్దే పనిలో తలమునకలైంది.

### రూ.706 కోట్లతో అభివృద్ధి పనులు..

టెక్స్‌టైల్ పార్కు కోసం సేకరించిన భూముల్లో వస్త్ర పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక వసతులను కల్పించే బాధ్యతలను టీఎస్ఐఐసీకి సర్కారు అప్పగించింది. ఈ మేరకు నిధులు కేటాయించింది. ఇప్పటికే రూ.706.87 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టింది. ఇందులో రూ.159.27 కోట్లు భూసేకరణ కోసం వెచ్చించింది. రూ.547.60 కోట్లతో మౌలిక వసతులు కల్పించింది. రూ.6.25 కోట్లతో 21.50కిలోమీటర్ల ప్రహరీ, రూ.60 కోట్లతో అంతర్గత రోడ్లు, రూ.2.56 కోట్లతో 7.60కిలోమీటర్ల స్ట్రీట్‌లైట్లు, రూ.5.65 కోట్లతో 33/11కేవీ సబ్‌స్టేషన్, రూ.178.64 కోట్లతో 220/132/11కేవీ సబ్‌స్టేషన్ నిర్మించింది. రూ.3 కోట్లతో తాగునీటి సరఫరా ఏర్పాట్లు చేయడంతో పాటు మరో రూ.100 కోట్లతో హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని చలివాగు ప్రాజెక్టు నుంచి వస్త్ర నగరికి 12ఎంఎల్‌డీ తాగునీటి సరఫరా పనులు, రూ.12.40 కోట్లతో అంతర్గత తాగునీటి సరఫరా, రూ.85 కోట్లతో 5ఎంఎల్‌డీ సీఈటీపీ నిర్మాణం, రూ.94.10 కోట్లతో ఫోర్‌లేన్ ఆర్‌వోబీ నిర్మాణ పనులు చేపట్టింది. వీటిలో కొన్ని పనులు పూర్తికాగా మరికొన్ని పనులు వివిధ దశల్లో ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ఇంజినీర్లు ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు.

### కంపెనీల ఆసక్తి..

మంత్రి కేటీఆర్ చొరవతో పార్కులో భారీ పెట్టుబడులు పెట్టేందుకు దేశవిదేశీ కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఇప్పటికే మూడు కంపెనీలు సుమారు రూ.3,100 కోట్లతో వస్త్ర పరిశ్రమల నిర్మాణ పనులు చేపట్టాయి. మొదట నార్త్ ఇండియాకు చెందిన గణేశా ఎకోపెట్, ఎకోటెక్ కంపెనీ ఇక్కడ రూ.588.25 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. రెండు యూనిట్ల కోసం టీఎస్ఐఐసీ 50.10 ఎకరాలను కేటాయించింది. 716 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. రెండున్నరేళ్ల క్రితం యూనిట్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వీటిలో ఒక యూనిట్ నిర్మాణం పూర్తయింది. ఇందులో ఉత్పత్తి కూడా మొదలైంది. మరో యూనిట్ నిర్మాణ పనులు తుది దశకు చేరాయి. కేరళ రాష్ట్రానికి చెందిన కైటెక్స్ గ్రూప్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఈ పార్కులో రూ.1,500 కోట్ల పెట్టుబడులతో 11 వేల మందికి ఉద్యోగం కల్పించేందుకు ముందుకొచ్చింది. ఈ కంపెనీకి టీఎస్ఐఐసీ 191.62 ఎకరాలను కేటాయించింది. మంత్రి కేటీఆర్ ఇక్కడ కైటెక్స్ వస్త్ర పరిశ్రమల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దశలవారీగా ఆరు యూనిట్ల ద్వారా తమ ఉత్పత్తులను మార్కెట్‌లోకి తెచ్చే దిశగా కైటెక్స్ కంపెనీ ముందుకు వెళ్తున్నది. ఈ కంపెనీ వస్త్ర పరిశ్రమల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. త్వరలో ఒక యూనిట్‌లో ఉత్పత్తిని ప్రారంభించేందుకు కంపెనీ సన్నద్ధం అవుతున్నది. నార్త్‌కొరియాకు చెందిన ఎవర్‌టాప్ టెక్స్‌టైల్ అండ్ అపెరల్ కాంప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పార్కులో రూ.980 కోట్ల పెట్టుబడులతో 11,700 మందికి ఉద్యోగం కల్పించేందుకు ముందుకొచ్చింది. ఇందుకోసం ప్రత్యేక చొరవ చూపిన కేటీఆర్ జూన్ 17న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి వస్త్ర పరిశ్రమల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కంపెనీకి టీఎస్ఐఐసీ 297.59 ఎకరాలను కేటాయించింది. ఇటీవల కంపెనీ నిర్మాణ పనులనూ చేపట్టింది. ఈ మూడు కంపెనీలు 23,416 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగం కల్పిస్తే పరోక్షంగా మరో 23 వేల మందికిపైగా ఉపాధి లభించనుంది.

## గొర్రెల దొంగపై గొడ్డలితో దాడి

### అక్కడికక్కడే వ్యక్తి మృతి

ధర్మసాగర్, నవంబర్ 8 : గొర్రెలు దొంగతనం చేసేందుకు వచ్చిన వ్యక్తిపై గొర్రెల యజమాని గొడ్డలితో దాడి చేయడంతో దొంగ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. సీఐ శ్రీధర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం ఎల్కతుర్తి మండలం గోపాలపూర్ గ్రామానికి చెందిన గండికోట లక్ష్మణ్(39), గండికోట శేఖర్, సూర శ్రీకాంత్, గండికోట రమేశ్ మండలంలోని శాయిపేట గ్రామానికి చెందిన కంది తిరుపతి ఇంటికి వెళ్లారు. అక్కడే అందరూ భోజనం చేశారు. రాత్రి బయటకు వెళ్లారు. గ్రామ శివారులో గొర్రెల మందను చూశారు. గొర్రెలను దొంగిలించేందుకు ప్రయత్నించారు. కుక్కలు వీరిని చూసి అరవగా, అక్కడ ఉన్న వ్యక్తి గమనించి వీరిని వారించాడు. ఈ క్రమంలో పెనుగులాట జరిగింది. గొర్రెల యజమాని దద్దు రాజయ్య తన కొడుకు మహేందర్‌ను ఎవరో కొడుతున్నారని భావించి గొడ్డలితో లక్ష్మణ్(39) తలపై కొట్టగా, అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి భార్య కల్యాణి ఫిర్యాదు మేరకు రాజయ్య, మహేందర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## 14 నుంచి ఆర్ట్స్ కళాశాల డిగ్రీ పరీక్షలు

హనుమకొండ, నవంబర్ 8 : సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బీఏ, బీకాం, బీఎస్సీ మూడు, ఐదో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 14వ తేదీ నుంచి నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి సంఘాల విజ్ఞప్తి మేరకు 9న నిర్వహించాల్సిన పరీక్షలను 14వ తేదీకి వాయిదా వేసినట్లు చెప్పారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రమాదబీమా

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 8 : ఆర్టీసీ ఉద్యోగులు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబానికి రూ.52లక్షల బీమా చెల్లించేందుకు యూబీఐతో ఒప్పందం కుదుర్చుకున్నామని వరంగల్ ఆర్ఎం శ్రీలత తెలిపారు. మణుగూరు వద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆర్టీసీ డ్రైవర్ బీమ్‌లాల్ కుటుంబానికి రూ.40లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. యూబీఐ మేనేజర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భానుకిరణ్, మాధవరావు, వరంగల్-2 డిపో మేనేజర్ సురేశ్ ఉన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**
★I, PASTA EDUKONDALU, S/o. PASTAM CHINNA VENKAIAH, R/o. H.No. 17-2-284/3, Koya Wada, Karimabad, Warangal, T.S.,- 506002, India. have Changed my Surname to **PASTAM EDUKONDALU** and solemnly declare.
NTW-00

**CHANGE OF NAME**
I, JIBY THOMAS S/O THOMAS KANDATHINKARA JOSEPH, RESIDING AT HOUSE NO: 16-33, KARUNAPURAM, VIDYANIKETAN JR COLLEGE, PEDDAPENDYALA, WARANGAL, TELANGANA, PIN-506151, PH: 83318 24528. HEREBY CHANGE MY NAME FROM JIBY KANDATHINKARA TO **JIBY THOMAS** FOR ALL FUTURE PURPOSES PASSPORT NUMBER: J8572421

**CHANGE OF NAME**
★I, PASTA PULLAMMA, W/o. PASTAM EDUKONDALU, R/o. H.No. 17-2-284/3, Koya Wada, Karimabad, Warangal, T.S.,- 506002, India. have Changed my Surname to **PASTAM PULLAMMA** and solemnly declare.
NTW-00

**CHANGE OF NAME**
I, **LINGAMPALLY SUREKHA** W/o **LINGAMPALLY SURESH** R/o H.No. 1-4-382/6, Asra Colony, Nirmal, Adilabad. T.S. 504106, India. Have Changed my Surname to **BIDARKOTA SUREKHA** W/o **LINGAMPELLY SURESH** and solemnly declare.

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**
★**దసరా స్పెషల్ ఆఫర్!** 5 గ్రా గోల్డ్ ఫ్రీ **HMDA** పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**WANTED**


★HP ఆద్యా పెట్రోల్ పంపులో (కరీమాబాద్ మేన్ రోడ్) నందు వర్కర్స్ (Male) కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. (24 Hours) సెల్: 9676452999.
NTW-000

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

★ **రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల** సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565



SBI **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ శాఖ
2వ అంతస్తు, TSRTC బిల్డింగ్, కమ్యూటర్స్ అమినిటీ సెంటర్, కోఠి, హైదరాబాద్-500 095, టెలిఫోన్ : 040-24651352, ఇ-మెయిల్ ఐడి: sbi.05172@sbi.co.in

**స్థిరాస్థి అమ్మకం కోసం అమ్మకం ప్రకటన**
[సెక్యూరిటీ ఇంటరెస్ట్ {ఎన్‌ఫోర్స్‌మెంట్} రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద]

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్తిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకున్న దిగువ వివరించిన స్థిరాస్తులు **రుణగ్రహీత: శ్రీ వెదిరె లక్ష్మి వంశీధర్ రెడ్డి** తండ్రి వెదిరె లక్ష్మీనారాయణ రెడ్డి నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి **8-11-2023 నాటికి రూ. 56,36,338/-(యాభై ఆరు లక్షల ముప్పై ఆరువేల మూడు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు కాంట్రాక్ట్ రేట్ ప్రకారం 9-11-2023 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులుతో సహా రాబట్టుకొనుట కొరకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **18-12-2023**న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయడమైనది.

**రిజర్వు ధర రూ. 71,60,000/- (డెబ్బై ఒక్క లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే) మరియు బయానా డిపాజిట్ రూ. 7,16,000/- (ఏడు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే).**

**ఏవేని తెలిసిన తాకట్టు రుణభారాలతో స్థిరాస్తి సంక్షిప్త వివరణ,**

SRO, వరంగల్ వద్ద శ్రీ వెదిరె లక్ష్మి వంశీధర్ రెడ్డి తండ్రి వెదిరె లక్ష్మీనారాయణ రెడ్డి పేరున రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 16539/2016, తేది: 30-11-2016 ప్రకారం రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (R.O) మరియు గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ సిటీ మరియు అర్బన్ జిల్లా, కాజీపేట్ మండలం, మడికొండ రెవెన్యూ గ్రామంలో సర్వే నం. 1000/Aలోని ప్లాట్ నం. 49, విస్తీర్ణం 183.94 చ.మీటర్లకు సమానమైన 220 చ.గజాల విస్తీర్ణం, ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 957 చ.అడుగులు, మొదటి అంతస్తు 957 చ.అడుగులు మరియు రెండవ అంతస్తు 267 చ.అడుగులు, నం. 30-2-684/3 కలిగిన నివాస భవనం మొత్తం. సరిహద్దులు: (సేల్ డీడ్ ప్రకారం): ఉత్తరం: ప్లాట్ నం. 56లోని ఇం.నం. 30-2-234/C, దక్షిణం: 33' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం. 48లోని ఇం.నం. 30-2-684/1, పడమర: ప్లాట్ నం. 50లోని ఇం.నం. 30-2-693

**రిజర్వు ధర : రూ. 71,60,000/-; బయానా: రూ. 7,16,000/-; బయానా చివరి తేది: 17-12-2023;**
**బిడ్ పెంపుదల : రూ. 50,000/-; వేలం తేది : 18-12-2023; సమయం: ఉ॥ 11.00 గం. నుండి సా॥ 04.00 గం॥ వరకు.**
**ఆస్తి ఐడి : SBIN200014407984;**

**గమనిక:** అన్ని వర్తించు పన్నులు, విద్యుత్ బిల్లులు, వర్తించు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, పన్నులు, GST, ఫీజులు మొదలగునవి గెలుపొందిన బిడ్డరు భరించాలి.
పై ఆస్తి ఇ-వేలంలో పాల్గొనుటకు వేలం తేదీకి ముందుగా **http://ibapi.in->Bidders Registration** లేదా బ్రౌజర్‌లో **URL: https://www.mstcecommerce.com/ Auctionhome/ ibapi/index.jsp** అని టైపు చేయుట ద్వారా కాగోరు బిడ్డర్లు తమకు తాము నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. నిర్వహించబడే వేలం కొరకు ప్రాసెస్ విధానం తెలుసుకొనుటకు **"Buyer Guide for Login & Registration"** సెక్షన్‌లో ఏర్పాటు చేయబడిన వీడియోలు/ఫోటోలను డౌన్‌లోడ్ చేసుకొనుటకు కాగోరు కొనుగోలుదారులకు సూచించడమైనది. అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **URL: https://ibapi.in** లో ఏర్పాటు చేసిన లింక్‌ను దర్శించి, వేలం తేదీని **ALL** అని, బ్యాంక్‌ను **SBI BANK** అని సెలెక్ట్ చేసి, నియమ నిబంధనలను యాక్సెప్ట్ చేసి ఆస్తిని సెర్చ్ చేయాలి. తదుపరి వివరాల కొరకు **17-12-2023న సా॥ 5.00 గం.లోగా** ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏదేని పనిరోజున దిగువ అధికారులను సంప్రదించగలరు:
**శ్రీమతి కె. గీతా లక్ష్మి, మేనేజర్: మొబైల్ నెం. 8019129092**
**శ్రీ T.M. జయరాముడు, చీఫ్ మేనేజర్: మొబైల్ నెం. 9494431902**

**తేది: 08-11-2023, ప్రదేశం: హైదరాబాద్** — సం/- T.M. జయరాముడు, అధీకృత అధికారి